క్లుప్తంగా

బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యం

బీఎస్పీ మహేశ్వరం ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త మనోహర్‌రెడ్డి



ప్రచారంలో మాట్లాడుతున్న మనోహర్‌రెడ్డి

మీర్‌పేట: బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే బీఎస్పీ ధ్యేయమని, ఈ ఎన్నికల్లో ఏనుగు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆ పార్టీ మహేశ్వరం అభ్యర్థి కొత్త మనోహర్‌రెడ్డి కోరారు. సోమవారం మీర్‌పేట, జిల్లెలగూడ కూడళ్లలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన కార్నర్ సమావేశాలలో మాట్లాడారు. తనను గెలిపిస్తే రూ.400లకే గ్యాస్ సిలిండర్, ప్రతి నిరుపేద కుటుంబానికి 60 గజాల ఇంటి స్థలం ఇవ్వడంతో పాటు అర్హులైన వృద్ధులకు నెలకు రూ.4వేలు, ప్రతి మహిళకు రూ.3వేల పెన్షన్ ఇస్తానని హామీ ఇచ్చారు.

ఓటు అమ్ముకుంటే భవిష్యత్తు అధోగతే

జైభారత్ రాష్ట్ర కార్యదర్శి రాజు



జైభారత్ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న రాజు తదితరులు

మహేశ్వరం: నోటుకు ఓటు అమ్ముకుంటే ఐదేళ్ల భవిష్యత్తు అధోగతే అని జైభారత్ రాష్ట్ర కార్యదర్శి సప్పిడి రాజు పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జైభారత్ ఆధ్వర్యంలో ఓటును అమ్ముకుంటే శవంతో సమానమని వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో రాజకీయ నాయకులు చూపే డబ్బుల ఎరకు ఆశపడితే ఐదేళ్ల పాటు అంధకారమే అన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా పోటీ చేసే అభ్యర్థుల నైతిక ప్రవర్తన, అర్హత, నిబద్ధత, సామర్థ్యం గుర్తించి ఎన్నుకోవాలని సూచించారు. నియోజకవర్గంలో గెలుపు కోసం కోట్లకు కోట్ల డబ్బుని ఎరగా వేస్తుంటే సామాన్యులు పోటీ చేసే పరిస్థితి లేదన్నారు. ప్రజాస్వామ్యం ధనస్వామ్యంగా మార్చొద్దన్నారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలతో పేదలకు మేలు



మహేశ్వరం: ఆలయం ఎదుట మేనిఫెస్టో చూపుతున్న కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

మహేశ్వరం: కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అధికారంలో రాగానే కచ్చితంగా అమలు చేస్తుందని మహేశ్వరం ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని శ్రీ శివగంగా రాజరాజేశ్వర ఆలయంలో స్థానిక నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తుక్కుగూడలోనే నివాసం ఏర్పాటు చేసుకొని ప్రజలకు అందుబాటులో ఉంటారన్నారు. అవినీతికి తావులేకుండా పారదర్శకంగా పని చేస్తామన్నారు. అధికారంలోకి వస్తే మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, రైతు భరోసా కింద రూ.15 వేలు పెట్టుబడి సాయం , వరి పంటకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తుందన్నారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, పీసీసీ ప్రచార కమిటీ సభ్యులు ఏనుగు జంగారెడ్డి, సీనియర్ నాయకుడు వెంకటప్రసాద్, పార్టీ మండల అధ్యక్షులు ఈశ్వర్, కృష్ణ నాయక్ నాయకులు రాజునాయక్, నారాయణ, కుమార్, ప్రశాంత్ రెడ్డి, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

అవకాశం ఇవ్వండి.. మీ బిడ్డలా పనిచేస్తా

- బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్



కందుకూరు: కొత్తూర్‌లో మాట్లాడుతున్న అందెల శ్రీరాములు

కందుకూరు: తనను గెలిపిస్తే అందరి సంక్షేమానికి మీ కొడుకులా పని చేస్తానని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. సోమవారం మండలంలోని 11 గ్రామాల్లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలో కొత్తగా పింఛన్లు, రేషన్ కార్డులు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. తాము అధికారంలోకి వస్తే ఒకే ఇంట్లో ఇద్దరికి పింఛన్లు ఇస్తామని, అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేస్తామన్నారు. కార్యక్రమంలో దేవేందర్‌రెడ్డి, జ్యోతిపాండు, అశోక్‌గౌడ్, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డబుల్ ఇంజన్‌తోనే రాష్ట్రాభివృద్ధి

మహేశ్వరం: కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు ఒక గూటి పక్షులని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం మండలంలోని డబిల్‌గూడ గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు బీజేపీలో చేరారు. ఆయన మాట్లాడుతూ.. మహేశ్వరం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే బీజేపీని గెలిపించాలన్నారు. స్థానికుడు, బీసీ బిడ్డను ఆదరించాలన్నారు. బీజేపీతోనే సుస్థిర, సుపరిపాలన కొనసాగుతుందన్నారు. కేంద్రం, రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ వస్తే అభివృద్ధి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పాపయ్యగౌడ్, యాదీష్, మాధవచారి, శంకర్, నందీశ్వర్, ఉపేందర్, భరత్, ఓం ప్రకాష్, వెంకటేష్ గౌడ్, మధు, శ్రీశైలం, గణేష్‌గౌడ్, మహేష్‌గౌడ్, సాయిరామ్‌గౌడ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమానికి బీఆర్ఎస్ కృషి

హుడాకాంప్లెక్స్: మహేశ్వరం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సబితారెడ్డిని గెలిపించాలని నాయకులు జహీర్, ఇస్మాయిల్ ఆధ్వర్యంలో సోమవారం సరూర్‌నగర్‌లో మైనార్టీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. దీనికి యువ నాయకుడు పట్లోళ్ల కల్యాణ్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ.. మైనార్టీల సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక కార్యక్రమాలు చేపట్టారని, సరూర్‌నగర్‌లో శ్మశాన వాటికతో పాటు మజీద్ అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలు మంజూరు చేశారన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జి మురళీధర్‌రెడ్డి, నాయకులు బాలకిషన్, మహేందర్‌యాదవ్, దయాకర్‌రెడ్డి, సాధిక్, సలీం, జహంగీర్, రజాక్, హైదర్, ఇర్ఫాన్, మహబూబ్, హఫీజ్, అజార్, నిజాం, సికిందర్ పాల్గొన్నారు.



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న కల్యాణ్‌రెడ్డి

బీఆర్ఎస్, బీజేపీలను ప్రజలు నమ్మరు

తుక్కుగూడ: రాష్ట్రంలో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని టీపీసీసీ కార్యదర్శి గోగికర్ జానకిరాం అన్నారు. సోమవారం తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రంలో గడప గడపకు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హస్తం గుర్తుపై ఓటు వేయాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో చంద్రశేఖర్ రెడ్డి, చిన్నారెడ్డి, కిషోర్‌రెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం



బీఆర్ఎస్‌లో చేరిన యువకులతో కార్తీక్‌రెడ్డి

తుక్కుగూడ: రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ఆపార్టీ యువజన రాష్ట్ర నాయకుడు పి.కార్తీక్ రెడ్డి అన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని దేవేందర్‌నగర్‌కాలనీకి చెందిన యువకులు బోధ జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు

బీఆర్ఎస్‌లోకి చేరికలు

కందుకూరు: మండల పరిధిలోని జైత్వారంలో మంత్రి సబితారెడ్డి తనయుడు కౌశిక్‌రెడ్డి సమక్షంలో పలువురు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. సోమవారం జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మండల అధ్యక్షుడు మన్నే జయేందర్, సర్పంచ్ సదాలక్ష్మీరెడ్డి, ఎంపీటీసీ సురేష్, జగన్‌మోహన్‌రెడ్డి, రాజు ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. కార్యక్రమంలో నాయకులు మహేందర్, శ్రీశైలం, పర్వతాలు, శేఖర్‌రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, శంకర్, వెంకట్‌రెడ్డి, విజేందర్ పాల్గొన్నారు.